



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 20-03-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 153 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# జిల్లాలో లక్ష 80 వేల ఇళ్ల స్థలాలు పంపిణీ

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సబ్బవరం (విజయభాను న్యూస్) : జిల్లాలో లక్ష 80 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. శనివారం ఉదయం మంత్రి పెందుర్తి శాసన సభ నియోజకవర్గం సబ్బవరం మండలం పైడివాడ గ్రామంలో ఉన్న 313 ఎకరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున, శాసన సభ్యులు అదీప్‌రాజ్ లతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేద వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 31 వ తేదీన జరుగు ఈ కార్య క్రమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి రానున్నారని తలిపారు. అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లను గావిస్తున్నారని తెలిపారు. మొత్తం లక్ష 80 వేల మందికి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ లేఅవుట్ లలో అన్ని మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పట్టాల

పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా పట్టాల పంపిణీ ఉంటుందని, జిల్లా అభివృద్ధికి అంతా సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున మాట్లాడుతూ సబ్బవరం మండలం లో ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య మంత్రి హాజరు కానున్నారని తెలిపారు. సబ్బవరం మండలం లో 9 వేల మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మంత్రి పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రాక సందర్భముగా ఏర్పాట్లపై అధికారుల తో చర్చించారు. హెలిపాడ్ ఏర్పాటు, వేదిక ఏర్పాటు, లబ్ధిదారులకు

ఎటువంటి అసౌకర్యము కలుగ కుండ ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు మొదలైన విషయాలన్నింటిని చర్చించి పలు సూచనలు చేశారు. ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండ ఏర్పాట్లను గావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, వి ఎమ్ ఆర్ డి ఎ కమిషనరు కె.వెంకట రమణా రెడ్డి, ఎస్పీ (రూరల్) బి.కృష్ణా రావు, పలువురు అధికారులు, జడ్పీటీసీ లు ఎంపిపిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# మరో రెండు దశాబ్దాలు జగనే సీఎం

- ఉనికి కోసమే టీడీపీ తాపత్రయం
- సీఎం మాటకే శతశాతం కట్టుబడి ఉంటాం
- మంత్రివర్గ విస్తరణలో ఎవరికి మంత్రి పదవి ఇచ్చినా కలసి పనిచేద్దాం
- 161 సీట్లు టీడీపీకి వస్తాయని అచ్చెన్న చెప్పడం విడ్డూరంగా ఉంది
- కొత్త జిల్లాలు ప్రగతికి సోపానాలు గా నిలుస్తాయి
- ఏపీలో బీజేపీ ఎక్కడ ఉంది?
- డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం(విజయభాను న్యూస్) : మరో రెండు దశాబ్దాలు వైయస్. జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉంటారని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆయన శనివారం రాత్రి శ్రీకాకుళంలోని జిల్లా వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు నిర్మొహమాటంగా తిరస్కరించినా సరే తగుదునమ్మా అంటూ టీడీపీ ఉనికి కోసమే తాపత్ర యపడుతోందని వ్యాఖ్యానించారు. అన్ని రకాలుగా ప్రజల నుంచి తిరస్కరణకు గురవుతున్న టీడీపీ నేతలు సారా పేరుతో ఇప్పుడు కొత్త రాజకీయానికి తెరలేపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లేనిది ఉన్న ట్టు చూపించే వారి అవకాశవాద రాజకీయాన్ని నమ్మేది ఎవరు? అని ప్రశ్నించారు. తమ శాసన సభ్యులమంతా సీఎం వైయస్ జగన్మోహన్రెడ్డి మాటకే శత శాతం కట్టుబడి ఉంటామన్నారు. మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణలో ఎవరికి మంత్రి పదవిచ్చినా అంతా కలిసికట్టుగా రాష్ట్ర ప్రగతికి కృషిచేస్తామన్నారు. ఈ విషయంలో కార్యకర్తల్లో ఎక్కడా చిన్న అసంతృప్తి, అపోహలు లేవన్నారు. ఉగాది నుంచి పాలన మొదలవుతుందని కొత్త జిల్లాలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తాయన్నారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే 161 సీట్లు టీడీపీకి వస్తాయని అచ్చెన్న చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విజ్ఞత లేకుండా ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని తెలిపారు. వచ్చే నెల చివరి నాటికి ఒక్క రూపాయి బిల్లు

తరువాయి 2లో..

# రాష్ట్రంలో ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు అమలు

## ఏపీ ఎస్ఇఆర్ ఎం కమిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏ.విజయ శారదా రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో పాఠశాలలో ప్రపంచ స్థాయి విద్య అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నాడు నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య పర్యవేక్షణ నియంత్రణ కమిషన్ వైస్ చైర్ పర్సన్ ఏ.విజయ శారద రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంఈఓలు, సమగ్ర శిక్ష అధికారులు, కేజిబి ప్రిన్సిపాళ్లతో పాఠశాలల్లో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలు గూర్చి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాల వాతావరణాన్ని సంపూర్ణంగా మార్చేందుకు నాడు-నేడు కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులకు ఆర్థికంగా

తరువాయి 2లో..

# చంద్రబాబు పెద్ద ట్యాపింగ్ నాయుడు

## : ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పెగాసస్‌ను చంద్రబాబు ఎవరి కోసం కొన్నారని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ సూటిగా ప్రశ్నించారు. ఆయన శనివారం మీడియతో మాట్లాడుతూ.. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని పేర్కొన్నారు. పెగాసస్ వెనుక ఎవరెవరు ఉన్నారో వెలికితీయాలని అన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌తో చంద్రబాబు ఏం చేశారో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఎవరి సంభాషణలు వినడానికి పెగాసస్ కొన్నారో తెలియాలని మండిపడ్డారు. ఇతరుల ఫోన్ సంభాషణలు దొంగతనంగా వినడం క్షమించరాని నేరమని దుయ్యబట్టారు. చంద్రబాబు పెద్ద ట్యాపింగ్ నాయుడు అని ఎద్దేవా చేశారు. బెంగాల్ సీఎం మమత బెనర్జీ స్వయంగా చంద్రబాబు హయాంలో జరిగిన అక్రమ వ్యవహారాన్ని బయట

తరువాయి 2లో..

# ఉన్నత విద్యలో భారతీయ భాగస్వామ్యం స్వాగతిస్తున్నాం

## ఇంటర్నేషనల్ స్టడీస్ డైరెక్టర ఆచార్య పాట్రిక్ మాక్ నమారా

ఆంధ్రవిశ్వవిద్యాలయం, విజయభాను న్యూస్ : ఉన్నత విద్య రంగంలో భారతీయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని అమెరికాలోని యుఎన్ఓ ఇంటర్నేషనల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పాట్రిక్ మాక్‌నమారా అన్నారు. శనివారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలో భారత్‌లో భాగస్వామ్యం ఏర్పరచుకునే విశ్వవిద్యాలయాలను గుర్తించడం జరుగుతోందన్నారు. తరువాతి దశలో దీనిని బలోపేతం చేయడం, ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో

తరువాయి 2లో..







# దేవరాపల్లిలో విఓఏలు ఆందోళన




దేవరాపల్లి (విజయభాను న్యూస్) కృష్ణ జిల్లా మచిలీపట్నం మండలానికి చేందిన విఓఏ గరికపాటి నాగలక్ష్మి ఆత్మహత్యకు కారకులు అయిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు దేవరాపల్లిలో విఓఏ పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. నాలుగు రోడ్లు జంక్షన్లో శనివారం కోంతసేపు ఆందోళన చేసి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సంభందించిన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం విఓఏ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కె.సూరిబాబు, జి. రాము మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న నాగలక్ష్మి కుటుంబానికి పదిలక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, విఓఏ లు పై వేదింపులు ఆపాలని, మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని, ఉద్యోగ బద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేదంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు.వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి. వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీలా,జి.వెంకటి, కె. అప్పారావు, టి. అప్పారావు,లక్ష్మీ,నాయుడు, మంగతో పాటు ఆదికసంఖ్యలో విఓఏ పాల్గోన్నారు.

# ఘనంగా వైసిపి నాయకులు తోట వెంకటేష్ కుమారుడు జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : మండలంలో మడుతూరు గ్రామ వైసిపి నాయకులు తోట వెంకటేష్ కుమారుడు దినేష్ కార్తీక్ జన్మదిన వేడుకలు గ్రామ నాయకుల మద్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావాలు , పార్టీ కోసం పనిచేసే నాయకులు తోట వెంకటేష్ అని , ఆయన కుమారుడు జన్మదిన వేడుకలలో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటూరు సంజీవ్ , ఎంపిటీసీ శనివాడ జువ్వాలనాయుడు , గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ నూకాంభికా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



గాజువాక : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాళ్ నగర్ లోవలో వేంచేసియున్న శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ప్రత్యేక పూజలో గాజువాక వైస్సార్సీపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిస్కారానికి కృషి



గాజువాక : (విజయభాను న్యూస్ ): స్టీల్ ప్లాంట్ ఉక్కు నిర్వాసితుల ఇంటర్వ్యూలు ఈనెల 9 వ తారీఖున జరిగాయి. ఇంటర్వ్యూలు జరిగిన లిస్టు రిలీజ్ చేస్తూ మిగతా మిగిలిపోయిన నిర్వాసితుల అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ 87వ వార్డ్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యం లో గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ దేవన్ రెడ్డి కి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ తో గాజువాక నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో నిర్వాసితుల పెండింగ్ సమస్యలపై చర్చించి నిర్వాసితులకు అధికశాతం ఇంటర్వ్యూలు జరిపి పోస్టులను నిర్వాసితులకు కేటాయించాలని కోరానని మిగిలిన నిర్వాసిత అభ్యర్థులకు త్వరలోనే ఇంటర్వ్యూలు నిర్వహిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని దేవన్ రెడ్డి తెలిపినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దపు దామోదర్ దుగ్గపు దానప్పలు బోండా గోవింద రాజు రోజ రాణి ప్రగఢ శ్రీను,వాసు, ఎస్ ఈశ్వర్ రావు,అప్పాడు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విశాఖ సాధనలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలి

- మాసాంతంలో ఒక్కసారైనా కార్పొరేట్ యాజమాన్యాలు స్వచ్ఛభారత్ నిర్వహించాలి
- ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి స్వచ్ఛ భారత్ నిర్వహించిన కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : స్వచ్ఛభారత్ లో భాగమైన స్వచ్ఛ విశాఖ సాధనలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం గ్రేటర్ విశాఖ 14వ వార్డులో వున్న ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ వారు తమ సిబ్బంది అందరితో కలిసి స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా హాస్పిటల్ చుట్టూ వున్న ఏరియా అంతటిని సుభ్రపరచటం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన 14వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు స్వయంగా చీపురు పట్టుకొని హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ లో స్వచ్ఛ సర్వేక్షన్ కు ప్రధమ స్థానంలో నిలబెట్టేందుకు అన్ని కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్నారై హాస్పిటల్ యాజమాన్యం స్ఫూర్తితో మరిన్ని కార్పొరేట్ సంస్థలు మాసాంతంలో ఒకసారైనా స్వీయ పర్యవేక్షణలో స్వచ్ఛభారత్ నిర్వహించాలని కోరారు. ఇందుకు సంబంధించి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు హామీ ఇచ్చారు.

ఎన్ ఆర్ ఐ సీఈఓ చంద్రమౌళి మాట్లాడుతూ ఈ విధంగా నెల కి ఒకసారి చెపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీ.ఎం (ఆపరేషన్స్)ఏ .ఎల్ హరి ప్రసాద్, ఏ.ఓ వీ.కిరణ్ కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది సుమారు 50 మంది పాల్గొన్నారు.




మొదటి పేజీ తరువాయి

# మరో రెండు దశాబ్దాలు జగనే సీఎం

కూడా కాంట్రాక్టర్లకు పెండింగ్లో ఉండదని తెలిపారు. అధికార వికేంద్రీకరణకు కట్టుబడి ఉన్నామని అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.

ఏపీలో బీజేపీ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఒకటి రెండు శాతం ఓట్లకు పరిమితమైన వారు మాపై విమర్శలు చేయడం ఎందుకని ప్రశ్నించారు. వైయస్సార్సీపీ నిర్మాతలు కార్యకర్తలేనన్నారు. అన్ని రకాల ఎన్నికల్లోనూ అఖండ మెజార్టీతో గెలవడం వెనుక వారి పాత్ర మరువలేనిదన్నారు. వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్,కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైయస్సార్సీపీ నాయకులు ఎంవీ. పద్మావతి, శిమ్మ రాజశేఖర్, చౌదరి సతీష్, ఎన్ని ధనుంజయ, టి.కామేశ్వరి, పైడి రవి, పైడి చందు, రౌతు సూర్యనారాయణ తదితరులు విలేకరుల సమావేశంలో ఉన్నారు.

## రాష్ట్రంలో ప్రపంచ స్థాయి

# విద్యా ప్రమాణాలు అమలు

సహాయపడేందుకు అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు, విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు దుస్తులు, పౌష్టికాహారం కూడా అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షలలో రాణించేందుకు, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా నిలదొక్కుకునే విధంగా ఆంగ్ల మాధ్యమంలో ఆధునిక పద్ధతిలో విద్య బోధించడం జరుగుతోందని వివరించారు. విద్యా వ్యవస్థలో మండల విద్యాధికారులే కీలకమని ప్రభుత్వం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు మధ్య సమన్వయ కర్తగా వ్యవహరిస్తూ విద్యాభివృద్ధికి వారు తోడ్పడతున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమంతో అందరిలో నూతనోత్సాహం కనబడుతుందన్నారు. రాష్ట్రంలో బాలలందరూ ప్రపంచ స్థాయిలో అన్ని రంగాలలో రాణించేలా విద్యా విధానం రూపొందించడం జరిగిందని చెప్పారు. పాఠశాలల్లో సి బి ఎస్ సి సిలబస్, హైస్కూల్లో ఇంటర్మీడియట్ విద్య ప్రారంభించేందుకు ప్రభుత్వం మండల విద్యాశాఖాధికారులకి సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ ఇంకా అనేక సంస్కరణల విషయంలో కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కమిటీ మెంబర్లు సి.ఏ.వి.ప్రసాద్, బి.ఈశ్వరయ్య, వి.నారాయణ రెడ్డి, ఆర్జేడి ఎమ్.జ్యోతికుమారి, డిఈవో ఎల్.చంద్రకళ, డిప్యూటీ డిఈవో ఎన్.ప్రేమ్ కుమార్, యు.మాణిక్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నత విద్యలో భారతీయ భాగస్వామ్యం స్వాగతిస్తున్నాం

భాగస్వామ్య దేశాలకు సరస్పరం విధానాల రూపకల్పనలో సూచనలు అందించడం లక్ష్యంగా తన పర్యటన జరుగుతోందన్నారు. భారతీయ విలువలు, సంస్కృతులు, చరిత్ర వంటివి అమెరికావారు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏయూ ప్రిన్సిపాల్స్, అధికారులు చేసిన పలు సూచనలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ పీస్ జర్నలిజం, కాన్ఫ్లిక్ట్ రిజల్యూషన్ విభాగాలు ఎంతో కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. పీస్ జర్నలిజం దేశాల స్వరూపాలను మార్పుచేసే శక్తిని కలిగి ఉందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, ఎలక్ట్రానిక్ వాహనాలపై అమెరికా ఆసక్తి చూపుతోందన్నారు. క్రీడలతో దేశాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పడం సాధ్యపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ భాగస్వామ్యంతో మెరుగైన ఫలితాలను అందించడం సాధ్యపడుతుందన్నారు. అంతర్జాతీయాకరణ ఎంతో అవసరమన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు తాము ఆహ్వానిస్తున్నామన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్దిని వివరించారు. నేటి తరం విద్యార్థులు వైవిధ్యమైన అవకాశాలపట్ల, అవగాహన కోరుకుంటున్నారని దీనిని అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇంకుబేషన్, రీసెర్చ్ను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యలో సునిశిత పరిశీలన, విస్తృత అవగాహనతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. వీటి ఫలితంగా యువతకు మెరుగైన అవకాశాలు ఏర్పడుతున్నాయన్నారు. అమెరికన్ ఎంబసీ ప్రతినిధి జోయ్ క్రిష్టోఫర్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహిస్తూ వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. క్రీడా శిక్షకులకు అమెరికాలో అత్యధిక వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. విద్యార్థులకు అమెరికా వీసా పొందడంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఫుల్బ్రైట్ స్కాలర్షిప్లను ఏయూకు ఆహ్వానించాలని సూచించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఎంఎస్ఎంఇ శాఖ అడిషనల్ డెవలప్మెంట్ కమీషనర్ చంద్రశేఖర్, డిప్యూటి సెక్రటరీ ఎస్.కె వర్మ, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశిభూషణ రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, జేమ్స్ స్టీఫెన్, డీన్లు ఆచార్య కె.బసవయ్య, డి.వి.ఆర్ మూర్తి, టి.షారోన్ రాజు, ఎన్.సత్యనారాయణ, పి.మల్లికార్జున రావు, జానకీరాం, కె.నాగేశ్వర రావు, ఎన్.విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఆచార్య పాట్రిక్ మాక్నమారా ను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

## చంద్రబాబు పెద్ద ట్యాపింగ్ నాయుడు

పెట్టిందని గుర్తుచేశారు. పెగాసస్ స్పైవైర్ కొనుగోళ్లు కుట్రపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. ఎవరి రహస్యాలు తెలుసుకోవడానికి చంద్రబాబు ఈ వ్యవహారం చేశారో బయటకు రావాలన్నారు. ఇది కేవలం ఏపీ వ్యవహారం కాదని, దేశ భద్రతకు సంబంధించిన అంశంగా కేంద్రం భావించాలని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా కేవలం ఫోన్ సమాచారం మాత్రమే కాదు ఎన్నో రహస్యాలు తెలుసుకునే అవకాశం ఉందని మండిపడ్డారు. ఇంత పెద్ద నేరానికి పాల్పడిన చంద్రబాబుపై చర్యలు అవసరమని అన్నారు. ఓటుకు నోటు కేసు విషయంలో సెక్షన్ 8 గురించి మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారని మండిపడ్డారు. సాక్షాత్తు ఓ సీనియర్ సీఎం మమత బెనర్జీ స్వయంగా చెప్పిన దశలో చంద్రబాబు ఎందుకు నోరు విప్పడం లేదని మండిపడ్డారు.

## రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి చొరవతో కుమ్మరిపాలెంలో కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : పార్లమెంటు సభ్యులు విజయసాయి రెడ్డి చొరవతో కుమ్మరిపాలెంలో కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో పార్లమెంటు సభ్యులు ప్రోత్సాహం, చొరవతో గ్యాస్ అథారిటీ అఫ్ ఇండియా లిమిటెడ్ (గైల్) కంపెనీ యాజమాన్యం మూడు కోట్ల రూపాయల ఆర్థికసాయంతో కమ్యూనిటీ సెంటర్ కుమ్మరిపాలెం సర్వే నెం.87లో నిర్మాణానికి ముందుకు వచ్చారని కమిషనర్ తెలిపారు. కుమ్మరి పాలెంలోని ప్రజలకు ఉపయోగార్థం ఈ కమ్యూనిటీ సెంటర్ నిర్మిస్తున్నట్లు అందుకు గ్యాస్ అథారిటీ అఫ్ ఇండియా లిమిటెడ్(గైల్ ) కంపెనీతో పరస్పర అవగాహన అగ్రిమెంట్ ను చేసుకున్నామని కమిషనర్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ కు సంబంధించి పనులు త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కమిషనర్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తోడ్పాటు అందించిన "గెయిల్" కంపెనీ యాజమాన్యానికి కమిషనర్ కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా ఇటువంటి మంచి కార్యక్రమంలు మరిన్ని చేయాలని కోరారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయండి

## – జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిర్మూలనకు స్వచ్ఛందంగా కృషిచేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 6వ జోన్, 85వ వార్డు పరిధిలోని అగనంపూడి, కొండయ్యవలస, దానబోయినపాలెం, లంకెలపాలెం తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని ప్లాస్టిక్ ని పూర్తిగా నిర్మూలించాలని తెలిపారు. ప్లాస్టిక్ రహిత విశాఖగా చూడాలని, ముఖ్యంగా దుకాణాలు, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం వచ్చి పరిశీలన చేస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటించి, ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని తెలిపారు. తడి-పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని నగర ప్రజలకు సూచించారు. చెత్త పడే ప్రదేశాలను గుర్తించి, చెత్తను వేయనీయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అగనంపూడిలో పట్టా రామఅప్పారావు తన పెరటిలోను, మిద్దిపైన ప్లాస్టిక్ వ్యర్థ డబ్బాలతో అందమైన ఆకృతి గల కుండీలు తయారుచేసి అందులో పూల మొక్కలు పెంచే విధానాన్ని పరిశీలించి ఆయనను అభినందించారు. స్థానిక కార్పొరేటర్ వార్డు సమస్యలను తెలిపారని, వాటిలో ముఖ్యంగా దానబోయిన పాలెంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ చుట్టూ మురుగు కాలువలు నిర్మించాలని, ఆ ప్రాంతంలో ఉన్న బ్రిడ్జి చివర గోతులు ఏర్పడి ఉన్నాయని వాటిని కాంక్రీటు తో పూడ్చాలని, కొండయ్యవలస నాలుగు రోడ్ల కూడలి నుండి మరిడిమాంబ గుడి వరకు కాలువలు నిర్మించాలని, రామాలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దానబోయిన పాలెం బ్రిడ్జి లోతట్టుగా ఉన్నందున బ్రిడ్జి ఎత్తు పెంచాలని, లంకెలపాలెం సింహాద్రి నగర్ లో మురగుపోయే మార్గం లేనందున, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని, వార్డులో చాలా చోట్ల రోడ్లు, కాలువలు, కల్వర్టులు నిర్మించాలని అడిగారని, వాటిలో కొన్ని టెండర్ దశలో ఉన్నాయని, మిగిలినవి వార్డు అభివృద్ధి ప్రణాళికలో చేర్చి వాటిని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శ్రీధర్, ఎసిపి ఐ.వి. రమణ మూర్తి, ఎఎంఒహెచ్ డాక్టర్ కిరణ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు ప్రసాద్ బాబు, ఎం.వెంకటరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ టీటీడీ కొత్త ఆలయంలో అంకురార్పణ

- తొలిరోజు పూజల శ్రీకారానికి
- శీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్టుకే అవకాశం
- 50మంది భక్తులతో విష్ణు సహస్ర నామ పారాయణ




విశాఖపట్నం,(విజయభాను న్యూస్) : అద్భుత శిల్పకళా సౌందర్యం..ఉట్టిపడే ఆధ్యాత్మికత.. పదెకరాల్లో స్వామి వారి ఆలయం..అక్కడికి ఎదురుగా అమ్మవార్ల దేవాలయాలు..వాటికి తోడు అభయమిచ్చే ఆంజనేయ స్వామి ఆలయం.. ఇదీ..విశాఖ రుషికొండలో త్వరలోనే దర్శన భాగ్యం కల్పించనున్న శ్రీ వేంకటేశ్వర వైభవం. టీటీడీ ఆధ్వర్యంలో విశాఖలో నిర్మించిన వెంకన్న ఆలయం ఈ నెల 23న శాస్త్రోక్తంగా ప్రారంభం కానుంది. ఈ లోగా శుక్రవారం నుంచే అంకురార్పణ చేపట్టారు. తొలి రోజు కార్యక్రమాల్లో భాగంగా ఆ దేవదేవుడ్ని కొలిచిన తాళ్ళపాక అన్నమాచార్యుడి 12వ తరం వారసులు తాళ్ళపాక హరినారాయణాచార్యులు ప్రారంభించిన శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ కు ఆ భాగ్యం దక్కింది. 2005నుంచి వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నఆ ట్రస్టు విశాఖ సభ్యులు 50మంది కొత్త ఆలయం వద్ద విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. దేవుడ్ని తరించాలంటే..దేవతల్ని భూమ్మీదకు ఆహ్వానించాల0టే వేదాలు పలకాల్సిందే. ఆపద మొక్కులవాడ్ని ఆహ్వానించాలంటే మనసారా భజనలు చేయాల్సిందే. ధర్మ ప్రచార పరిషత్ (డీపీపీ) ఆధ్వర్యంలో ఆ ట్రస్టు బృంద అధ్యక్షురాలు సునీత కొఠారి బృందం అదే చేసింది. వేద మంత్రాలను పఠిస్తూ స్వామిని కొలిచారు. వాస్తవానికి ఇంతకు ముందే తమకు తొలి రోజు చేపట్టే కార్యక్రమాలకు అనుమతించాలని ధర్మ ప్రచార పరిషత్ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని విశాఖలోని అన్నమాచార్య ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళా సాధికారతకు చిత్తశుద్దితో కృషిచేస్తున్నాం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



విజయభాను న్యూస్, ఆంధ్రవిశ్వవిద్యాలయం : మహిళా సాధికారతకు చిత్తశుద్దితో కృషిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూలోని అమెరికన్ కార్నర్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్ ' ఇంటర్నేషనల్ కొలాబరేషన్-కరెంట్ ట్రెండ్స్' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మహిళలను భాగస్వాములుగా చేస్తూ రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందించిన చొరవతో ఏయూలో అమెరికన్ కార్నర్ ఏర్పాటు కావడం, నేడు మహిళలను భాగం చేస్తూ వర్క్‌షాప్ నిర్వహించడం సాధ్యపడిందన్నారు. ముఖ్యమంత్రి మహిళల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని, దీనికి సాకారం చేసే దిశగా ఇటువంటి సదస్సులు నిలుస్తాయన్నారు. విశాఖ నగరం ఆనంద నగరంగా, పరిపాలన,ఆర్థిక రాజధానిగా నిలుస్తుందన్నారు. అమెరికాలోని యుఎన్‌ఓ ఇంటర్నేషనల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పాట్రిక్ మాక్‌నమారా మాట్లాడుతూ ఇక్కడ హాజరైన మహిళల నుంచి తాను స్ఫూర్తిని పొందానన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇతరులకు చేరువ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ జె.వి.ఆర్ మూర్తి, జోయ్ క్రిష్టోఫర్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, పాల్ డగ్లస్ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి వీసీ ప్రసాద రెడ్డి సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.

# కోపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ గా పల్లా కృష్ణ ప్రమాణస్వీకారం

## వైసీపీలో కష్టించి పని చేసే వారికి తగిన గుర్తింపు



విజయభాను న్యూస్, సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న దుర్గమాంబ కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా కాపుశెట్టి శేషుబాబు వైస్ చైర్మన్ గా పల్లా కృష్ణ శనివారం మంత్రి అవంతి శ్రీనివాసరావు యం.పి.బీశెట్టి సత్యవతి ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు పల్లా కృష్ణ వైసీపీ పార్టీలో అంచెఅంచెలుగా ఎదిగారు పార్టీలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ పల్లా కృష్ణను కోపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ గా నియమించారు ఎన్నికలలో అదీప్ రాజ్ విజయానికి కృషి చేశారు పంచాయితీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు అంతేకాకుండా మేజర్ పంచాయతీ ఎన్నికల్లో తన భార్య అయిన పల్లా వరలక్ష్మి ని నిలబెట్టి విజయ ఢంకా మోగించారు చినగోళ్ళలపాలెం కి ఎన్నడూ లేనివిధంగా పదవి వరించిందని చెప్పవచ్చారు యాదవ సామాజిక వర్గానికి మంచి పదవి లభించింది మండలం మొత్తంలో ఈ సామాజిక వర్గానికి వైసీపీ లో మంచి గుర్తింపు వచ్చింది యువకుడైన పల్లా కృష్ణ అందరికీ సేవ చేయడంలో మంచి మనిషి అని అందరి నోటా వినిపిస్తుంది ఈ సందర్భంగా పల్లా కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అదీప్ రాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ అభివృద్ధికి ఎల్ల వేలలా కృషి చేస్తానన్నారు వైసీపీ పార్టీ నాయకులందరికీ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞత లు తెలియజేశారు చిన గోల్లపాలెం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో బి.సి.సెల్ అధ్యక్షుడు కొటాన రాము, జడ్.పి వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, బోకం సూర్యకుమారి రామునాయుడు,సబ్బవరపు నారాయణమూర్తి,

వడ్డాది అప్పలరాజు,శరగడం రాము,బైలపూడి దేముడు,గొంప దేముడు, పాలిశెట్టి సురేష్, సబ్బవరపు సత్యనారాయణ,మండల సముద్రం,సబ్బవరపు నాగభూషణం, దెడ్డం పద్మ, మండల మహిళా అధ్యక్షురాలు బంతికోల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో కల్తీసారా పై కదం తొక్కిన టీ డి పి శ్రేణులు

## పోలీసులను అడ్డం పెట్టుకుని టి డి పి నాయకులను, కార్యకర్తలను బయపెట్టలేరు

## టీ డి పి ఇన్ చార్జ్ కోరాడ రాజుబాబు




భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం టి డి పి ఇన్ చార్జ్ కోరాడ రాజుబాబు ఆధ్వర్యంలో భీమిలిలో కల్తీసారా పై కదం తొక్కిన తెలుగుదేశం పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు దానికి నిరసనగా టి డీ పి ఇంచార్జ్ కోరాడ రాజుబాబు రోడ్డు మీద బైటాయించి నిరసన తెలిపారు వై సి పీ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని టి డి పి నాయకులను,కార్యకర్తలను బయపెట్టలేరు అని తెలిపారు. పోలీసులను టి డి పి నాయకులను నిర్బంధం చేయడానికి ఉపయోగించడం దాని కన్నా మహిళలను రక్షించడంలో ఉపయోగించి ఉంటే తాడేపల్లి సియం ఆఫీసుకి దగ్గరలో మహిళపై హత్యచారం జరిగి ఉండేది కాదని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో రంగులు వేసి అమ్ముతున్న మద్యాన్ని, కల్తీసారాని వెంటనే నిర్మూలించాలని, జంగారెడ్డి గూడెం కల్తీసారా మృతుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,రాష్ట్రంలో కల్తీసారా అమ్మకాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడంలో అలసత్వం ప్రదర్శిస్తుందని, జంగారెడ్డి గూడెం లో కల్తీసారా వలన మరణించిన వారి కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. నాణ్యత లేని కొత్త కొత్త బ్రాండ్లను తీసుకొచ్చి పేదల ఆరోగ్యాలతో చెలగాటం ఆడి మహిళలు తాళి బొట్టులు తెంచుతున్నారు అని అన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి 3వ డివిజన్ ఆధ్యక్షులు గంటా నూకరాజు,1వ వార్డు పార్టీ ఆధ్యక్షులు తమ్మిన సూరిబాబు,

పిట్టా సురేష్ , వానపల్లి సత్య,2వ వార్డు జగన్నాద గణేష్ రెడ్డి , నరసింగరావు ,భీమిలి నియోజకవర్గ ఐటిడిపి ఆధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్ ,4వ వార్డు నాయకులు తొత్తడి సూర్య,1వ వార్డు తెలుగు యువత గరే సదానంద మరియు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం వ్యాపారం

## కల్తీ మద్యం నిషేదించాలని పూడిమడకలో టిడిపి నిరసన




అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : మద్య నిషేదం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తుందని పూడిమడక టిడిపి సినీయర్ నాయకులు , మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు ఆరోపించారు . శనివారం మత్స్యకార గ్రామమైన పూడిమడక బ్రాంది షాప్ వద్ద కల్తీ మద్యం నిషేదించాలని టిడిపి నాయకులు మేరుగు బాపునాయుడు ఆద్వర్యంలో నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం మద్యం , జే బ్రాండ్ మద్యాన్ని నిషేధించి ప్రజల ప్రాణాలును కాపాడాలని డిమాండ్ చేశారు . అనకాపల్లి పార్లమెంటరీ టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు మాట్లాడుతూ నాసిరకం మద్యం , పిచ్చి పిచ్చి బ్రాండ్ లను ప్రభుత్వ షాపుల అమ్మకాల ద్వారా పేద ప్రజల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో మేరుగు వెంకటరావు , కాసారపు పోలరాజు , మేరుగు మహేష్ , బీడిబాబు , యన్ టి ఆర్ ముత్యాలు , ఎర్రయ్యతాత , కోదండరావు , నూకరాజు , కాసుబాబు , తోట రాజు అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# అప్పన్న సేవలో అవంతీ



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు శనివారం స్వామిని దర్శించి సేవలో తరించారు ఆలయానికి చేరుకున్న మంత్రి కి ఆలయ ఏసీ అన్నపూర్ణ సాదర స్వాగతం పలికారు ముందుగా స్వామివారి కప్ప స్తంభం ఆలింగనం చేసుకొని బేడా ప్రదక్షిణ చేసి తదుపరి స్వామివారి దర్శనం చేసుకున్నారు వీరు కి వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను ఆలయ ఏ సి అన్నపూర్ణ గారు అందజేసారు.

# విజయభాను

## సంపాదకీయం

### సాహితీ సిరి సినారె

నిరంతర కవి, విశ్వంభర నాథుడు, మనవతా మహనీయుడు, ఆధునిక మహాకవి, వక్త, సాహితీ పరిశోధకుడు, బహుభాషావేత్త, ప్రయోగ శీలి, ప్రసిద్ధ సినీ గేయ రచయిత ఇలా ఎన్ని పేర్లుగా పిలిచినా ఆయనే, మన సాహితీ దిగ్గజం సినారె.

డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి గారు అందరికి 'సినారె'గా సుపరిచితులు. సినారె గారి మొదటి పేరు సత్యనారాయణ రెడ్డి. ప్రాచుర్యంలో సింగిరెడ్డి నారాయణ రెడ్డిగా, సినారెగా ప్రసిద్ధికెక్కారు. ఆయన భార్య మరణానంతరం భార్య పేరు మీద సుశీల నారాయణ రెడ్డి సాహిత్య పురస్కారాన్ని ప్రారంభించిన సాహితీ సమదర్శి సినారె.

సినారె ఉస్మానియాలో ఉర్దు మీడియంలో బీఏ పూర్తి చేశారు.1954లో ఉస్మానియాలో ఎం.ఏ తెలుగు పూర్తిచేసి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో 'ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు-ప్రయోగములు' అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. సినారె గారికి చిన్నప్పటి నుండి కవిత్వం పట్ల ఆసక్తి ఎక్కువ. ఆరేడు తరగతుల వయసులోనే కవితలు రాశారు. అనేక జానపదాలు, హరికథలు, బుర్రకథలు వినిపించారు. సినారె తొలి రచన 1953లో 'నవ్వనిపువ్వు' ను రాశారు. అనేక గేయనాటికలను, గేయకవితలను, ఖండ కావ్యాలను, కవితాసంపుటాలను, విశిష్ట కావ్యాలను, వ్యాససంపుటాలను, దీర్ఘ కావ్యాలను రాసిన సాహితీ ఉప్పెన సినారె.

సినారె గారి 'విశ్వంభర' వచన కావ్యానికి 1988లో జ్ఞానపీఠ్ అవార్డు లభించింది. 'మంటలూ -మానవుడు' అనే కవితాసంపుటానికి 1973లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. బౌద్ధ కథగా 'నాగార్జునాసాగరం' పేరు పొందిన కథాకావ్యం. మాత్రాఛందస్సుకు ప్రాణం పోసిన గేయకావ్యం 'కర్పూ ర వసంతరాయలు' ఎనలేని ఖ్యాతిని పొందిం ది.'మధ్యతరగతి మందహాసం' కవితాసంపుటి వచనకవిత్వాన్ని బలోపేతం చేసింది. 'ప్రపంచ పదులు' వంటి విశిష్ట కావ్యాలను రాశారు.

'ప్రపంచ పదులు'లో..'చేతగాని తనముంటే జాతకాన్ని నిందించకునమ్మలేని సరుకుంటే అమ్మకాన్ని నిందించకు కలం రాయలేకుంటే కాగితాన్ని నిందించకు..' అంటూ చెప్పిన కవిత్వం అద్వితీయం.అలాగే గజల్ లో..'మబ్బుకు మనసే కరిగితే అది నీరవుతుందిమనసుకు మబ్బె ముసిరితే కన్నీరవుతుంది..'అని చెప్పిన కవితలు నేటికీ ఆదర్శవంతగా ఉన్నాయి. ఊపిరి ఉన్నంత వరకు ఆయన కవితావాహిని ఆగలేదు. కలం, గళం రెండు ఆయన అస్త్రాలు.

సినారె గారు1981లో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, 1985లో అంబేద్కర్ విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, 1989లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, 1992లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారులుగా, 1993లో ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా- ఏ పదవిలో ఉన్నా ఆ పదవులకు వన్నె తెచ్చారు. 1962నుంచి సినీ ప్రస్థానం ప్రారంభించి సినీ గేయాలు రాయడం మొదలు పెట్టారు. 'గులేబకావళి కథ' సినిమాలో 'నన్ను దోచుకుందువటే... వన్నెల దొరసాని..' అనే పాటతో పాటు ఆ సినిమాకు అన్ని పాటలు రాశారు. 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు మొత్తం మూడువేల వరకు పాటలు రచించి సాహిత్య వాణిగా మిగిలి పోయారు.

'గున్నమామిడీ కొమ్మమీద...గూళ్ళు రెండున్నాయి..'

'పగలే వెన్నెలా... జగమే ఊయలా..'

'వస్తాడు నా రాజు ఈ రోజు..'

'అమ్మను మించి దైవం ఉన్నదా..'

'కంటేనే అమ్మ అని అంటే ఎలా..'

'జేజెమ్మా..... మాయమ్మ..' అంటూ అద్భుత పాటలు సినారె కలం నుండి

జాలువారిన సాహిత్య చంద్రికలు.


జ్ఞానపీఠ్ అవార్డు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులతో పాటు సినారె ఎన్నో పురస్కారాలను పొందారు. 1977లో పద్మశ్రీ, 1992 లో పద్మభూషణ్ అందుకున్నారు. రాజ్యలక్ష్మీ పురస్కారం, సోవియెట్ నెహ్రూ పురస్కారం, కళాప్రపూర్ణ, సినీకవిగా నంది పురస్కారం, పలు విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్‌లను అందుకున్నారు. 2014లో జీవన సాఫల్య పురస్కారం పొందారు.

సినారె గురించి కుందుర్తి గారు 'తిలక్ లాగా రెండంచుల పదును గల కత్తి సినారె..' అని చెప్పారు. తాపి ధర్మారావు 'సినారె' గారిని మహాకవిగా ప్రశంసించారు. ఆయన తన సొంత ఊరిలో తన ఇంటిని గ్రంథాలయానికి ఇవ్వడం, పాఠశాల భవనం నిర్మించడం, కళా మందిరాన్ని, కళ్యాణ మండపాన్ని కట్టించడం వంటి సేవా గుణాన్ని కలిగిన సామాజిక సేవకుడు సినారె.

## స్పెయిన్ దంపతులకు శిశుగృహ బాలిక దత్తతు



విజయనగరం(విజయభాను న్యూస్) : స్థానిక కెఎల్‌పురం శిశుగృహలోని 3 సంవత్సరాల బాలికను, స్పెయిన్ దేశానికి చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. బాలికను శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో వారికి అందజేశారు. దత్తత తీసుకున్న బాలికను కంటికి రెప్పలా చూసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి కోరారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ అథారిటీ రీసోర్స్ ఏజెన్సీ ద్వారా, స్పెయిన్ దంపతులు దత్తత కోసం చాలాకాలం క్రితమే దరఖాస్తు చేసుకున్నారు. కుటుంబ న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా, బాలికను దత్తత ఇచ్చే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం.రాజేశ్వరి, ఏపిడి బి.లావణ్య, డిసిపిఓ లక్ష్మి, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.



***ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి అన్ని అనుబంధ విభాగాల ఇన్చార్జిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ని నియమించిన సందర్భంగా తాడేపల్లి లో పార్టీ కేంద్ర కార్యాలయం లో విజయ సాయిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి దంపతులు. సారధ్యము విజయసారధ్యమై రానున్న 2024 ఎలక్షన్ లో కూడా వైఎస్ఆర్సిపి విజయ దుందుభి మోగించి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా అన్న ప్రమాణస్వీకారం యావత్ ప్రపంచానికి వినబడేలా రెండోసారి ప్రమాణ స్వీకారం చేయాలని శుభాకాంక్షలు తెలిపిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బి పద్మావతి .***

## జె బ్రాండ్ల పై కదంతొక్కిన తెలుగు తమ్ముళ్ళు



మధురవాడ : రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు జె బ్రాండ్లు రద్దు చేయాలని ఎమ్మెల్యేల పోరాటానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్త నిరసన లో భాగంగా మహా విశాఖ 6వార్డు పరిధి పీఎం పాలెం లో గల మద్యం దుకాణం వద్ద శనివారం ఆ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాసు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యేల పోరాటానికి మద్దతుగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మద్యం రేట్లు తగ్గించాలని అలాగే జే బ్రాండ్లను రద్దు చేయాలని ఎన్నికల సంఘం ఇచ్చిన హామీ ప్రకారం మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రానున్న రోజుల్లో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆనందబాబు, నాగేశ్వరరావు, , రెడ్డి సత్యనారాయణ, రమణ,' జి గురునాథ్, సర్వ దేవుళ్ళు, గిరి, రామకృష్ణ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## సమయం

### స్నేహితుడు

నా స్నేహితుడు వరం
మూడ్ ఎప్పుడూ గరం గరం
గర్ల్‌ఫ్రెండ్‌తో ఆడుతుంటాడు సరసం
చదువంటే విరసం
నచ్చిన వంటకం పాయసం
ఎప్పుడూ చెప్పించుకుంటాడు జోస్యం
బలాదూర్ గా తిరగడం ఇష్టం
తెస్తాడు ఇంటికెంతో కష్టం
చేసిన ప్రతీ వ్యాపారంలో నష్టం
ఏ పనికి వుండకూడదు ఇష్టం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

విదియ ఉ. 11.28 చిత్ర రా. 12.13 ఉ.వ. 8.34 ల 10.08 తె.వ. 5.35ల

ఆదివారం 20 -04-2022

a **మేషం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల సహ కారంతో ఒక వ్యవహారం సానుకూలమవుతుంది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిలు వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. కష్ట సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. వృత్తులు వారికి సామాన్యం.

b **వృషభం** : నిరుద్యోగులు, వృత్తులు, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. మీ శ్రీమతి వైఖరి ఆగ్రహం కలిగిస్తుంది. మీ సోదరుల తీరు మీకెంతో మనస్తాపం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆత్మీయులకు, చిన్నారులకు విలువైన కానుకలందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.

c **మిథునం** : కొంతమంది మీ వ్యాఖ్యలను అపార్థం చేసుకుంటారు. ఎంతో శ్రమించిన మీదట గాని అనుకున్న పనులు పూర్తి కావు. స్త్రీలు అభిప్రాయాలకు ఆమోదం లభించదు. నిరుద్యోగులకు బోనస్ ప్రకటనల పట్ల అప్రమత్తత చాలా అవసరం.

d **కర్కాటకం** : విద్యార్థులు ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులెదుర్కోవలసి వస్తుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి అన్ని విధాలా యోగదాయకమైన కాలం. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పండ్లు, పూల, కొబ్బరి వ్యాపారులకు అనుకూలమైన కాలం.

e **సింహం** : ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఉద్యోగంలో శ్రమకు నైపుణ్యతకు మంచి గుర్తింపు లభిస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులు అనుకూలిస్తాయి. కుటుంబీకుల మధ్య ఆసక్తిరకమైన విషయాలు చర్చకు వస్తాయి. అనుకున్న పనులు కాస్త ఆలస్యమైనా కంగారు పడకండి.

f **కన్య** : భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. స్త్రీలతో సంభాషించేటపుడు ఓర్పు, సంయమనం పాటించండి. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : మీ కావలసిన వస్తువులు లేక పత్రాలు కనిపించకుండా పోయే ఆస్కారం ఉంది. స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తప్పవు మెళకువ వహించండి. మీ వ్యక్తిగత భావాలకు మంచి స్ఫురణ లభిస్తుంది. ఫాన్సీ, కిళ్ళీ, కిరాణా రంగాలలో వారికి అనుకూలం. ఐరన్, సిమెంటు, కలప, ఇనుము, ఇసుక, ఇటుక వ్యాపారస్తులకు లాభదాయకం.

h **వృశ్చికం** : నిరుద్యోగులకు బోగస్ ప్రకటనల పట్ల అప్రమత్తత అవసరం. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ప్రకటన మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. క్రీడల పట్ల ఆసక్తి పెరుగును. మీ శ్రమకుతగిన ప్రతిఫలం కానవస్తుంది. ఉద్యోగస్తులకు అధికారులతో అవగాహన లోపం, తోటివారి సహకారం లభిస్తుంది.

i **ధనుస్సు** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. కొత్త ఆదాయ మార్గాలు అన్వేషిస్తారు. విలువైన వస్తువులపై దృష్టి సారిస్తారు. వృత్తి విద్యా కోర్సులో రాణిస్తారు. మిమ్మల్ని తక్కువ అంచనావేసే వారు మీ సహాయం ఆర్థిస్తారు. బంగారం, వెండి, లోహ రంగాలలో వారికి మందకొడిగా వుండగలదు.

j **మకరం** : దేవాలయ, విద్యాసంస్థలకు దాన ధర్మాలు చేయుట వలన మీ కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి. ప్రముఖులకు కానుకలు, శుభా కాంక్షలందించి వారిని ప్రసన్నం చేసుకుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు నిరుత్సాహం కానవస్తుంది. వాహనం నడుపునపుడు మెలకువ, ఏకాగ్రత చాలా అవసరం.

k **కుంభం** : ఆర్థిక పరిస్థితి ప్రోత్సహకరంగా ఉంటుంది. షేర్ వ్యాపారస్తులకు ప్రోత్సాహం కానవచ్చును. పదవీ స్వీకారాలకు, వృత్తివ్యాపారాల్లో కొత్త వ్యూహాలు అమలుకు అనుకూలమైన రోజు. వ్యవసాయ, ఎగుమతి, దిగుమతులు లాభిస్తాయి. ఒక కార్యం నిమిత్తం దూర ప్రయాణం చేయవలసివస్తుంది. పాత రుణాలు తీరుస్తారు.

L **మీనం** : పాత మిత్రుల కలయిక సంతృప్తినిస్తుంది. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. మీ జీవిత భాగస్వామి సలహా పాటిస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు.


# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపిం చాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహిం చడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ- భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# దిగ్విజయంగా అరుకు వేలి లో కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం నమోదు కార్యక్రమం

## కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలతో దద్దరిల్లిన వేదిక



అరకులోయ (విజయభాను న్యూస్) కాంగ్రెస్ తోనే గిరిజనుల హక్కులు చట్టాలు సంస్కృతి సాంప్రదాయం (జల్ జమీన్ జంగల్ ) కాపాడబడతాయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి. భారతదేశం వ్యాప్తంగా అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ , పార్లమెంట్ సభ్యులు యువ నేత కాబోయే భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ పిలుపు మేరకు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం కార్యక్రమం విశేష ఆదరణతో దిగ్విజయంగా నిర్వహించరు , ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం కిష్టప్ప తిలక్. సెక్రెటరీ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, ఇన్చార్జి ఏపీసీసీ ఏప్పర్స్ మరియు అనకాపల్లి డి.సి.సి రుతాల శ్రీరామ్మూర్తి, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వజపతి శ్రీనివాసరావు, రాష్ట్ర ట్రైనింగ్ సెల్ చైర్మన్ డొల్ల శ్రీనివాసరావు, బొడ్డవరం ఇంచార్జ్ గూనురు వెంకట్రావు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులుఅలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు మాట్లాడుతూ వేదిక దద్దరిలించారు కాంగ్రెస్ పార్టీ తోనే గిరిజనుల హక్కులు చట్టాలు సంస్కృతి సాంప్రదాయం (జల్ జమీన్ జంగల్ ) కాపాడబడతాయి, అని గతంలో కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆదివాసీలకు హక్కులు చట్టాలు వచ్చాయని, దానిని నేటి ప్రభుత్వాలు పార్టీలు తూట్లు పొడుస్తున్నాయని, మన కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఆదివాసీలకు రక్షణ కలుగుతుందని వారు పేర్కొనారు ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం కార్యక్రమం లో గిరిజనుల విశేషాదరణ తో దిగ్విజయంగా నిర్వహించామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంతోమంది నూతనంగా పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగిందనారు ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నాయకురాలులు శెట్టి భగత్ రాం, పాచిపెంట చిన్నస్వామి, మొస్య ప్రేమ్ కుమార్, బోయి మోహన్ రావు, పచాడి కృష్ణ, జన్ని బాబురావు, బాకా సులోచన, మజ్జి అద్దు, కొర్ర రఘురాం, కుర్తాడి మత్యారాజూ, ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనారు .

# ఈనెల 28 29 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## : సిఐటియు జిల్లా కార్యదర్శి, ఉమామహేశ్వరం



అనంతగిరి,విజయభాను న్యూస్ : కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని , ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ప్రధాన డిమాండ్లతో సార్వత్రిక సమ్మె జరుగుతుందని కార్మికవర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ మేరకు అనంతగిరి గ్రీన్ సంఘం కార్యాలయం సమ్మె జయప్రదం చేయాలని వివిధ కార్మికులతో సదస్సు నిర్వహించారు కేంద్రంలో నరేంద్ర మోడీ నీ పాలన వచ్చింది దగ్గర్నుంచి కార్మిక చట్టాలు రద్దు చేయడం ప్రభుత్వ రంగాన్ని కారుచౌకగా ధనవంతులకు కట్టబెట్టడం కార్పొరేట్లకు లాభాలు వచ్చే విధంగా పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వం కార్మిక ఉద్యమాలపై నిర్బంధ మోపుతోందని ఇది ఎంతవరకు సమంజసం కాదని తెలిపారు న్యాయమైన డిమాండ్ల పోరాడుతున్న కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని ఐక్యంగా కార్మికులంతా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు మంజుల సుమిత్ర, గిరిజన సంఘం నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు,

# పెండింగ్ బిల్లులను సి.ఎఫ్.ఎం.ఎస్ లో వెంటనే అప్లోడ్ చేయాలి

## - నీటి ఎద్దడి నివారణకు1.50 కోట్లతో క్రాష్ ప్రోగ్రాం

## - జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు



విజయనగరం(విజయభాను న్యూస్) : జిల్లా అంతటా చేపట్టిన పలు పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ఈ నెల 25 లోగా సి.ఎఫ్.ఎం.ఎస్. నందు అప్లోడ్ చేయాలనీ జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు.శనివారం అయన ఛాంబర్ లో పంచాయతి రాజ్, గ్రామీణ నీటి సరఫరా , ఉపాధి హామీ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసారు. శాఖల వారీగా , ఇంజినీర్ వారీగా పనుల వారిగా సమీక్షించారు. పలు పనులకు సంబంధించిన బిల్లులకు మార్చ్ 31 లోగా ప్రభుత్వం నిధులు విడుదల చేసే అవకాశం ఉన్నందున వెంటనే పెండింగ్ బిల్లులను అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులతో పాటు, ఎస్.డి.పి, సి.ఎం.డి.ఎఫ్., జె జె ఎం , జే.హెచ్.సి. తదితర పధకాల నుండి ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన బిల్లులను అప్లోడ్ చేయాలనీ, సాంకేతిక సమస్యలు తలెత్తితే ఉపాధి హామీ ఐ.టి విభాగాన్ని సంప్రదించా లని సూచించారు. మార్చ్ 31 కి పూర్తి కానున్న పనుల బిల్లులను అన్ని సెక్షన్ ల నుండి ముందే సేకరించు కోవాలని అన్నారు.

గ్రామీణ నీటి సరఫరాకు చెందిన సుమారు 8 కోట్ల రూపాయల విలువైన బిల్లులు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే అప్లోడ్ చేయాలనీ అన్నారు.

ఏ ఒక్క శాఖ బిల్లులు పెట్టక పోవడం వలన నిధులు మురిగి పోయాయని వినకూడదని, అలా జరిగితే సంబంధిత అధికారే బాధ్యతవహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**నీటి ఎద్దడి నివారణకు 1.50 కోట్లతో క్రాష్ ప్రోగ్రాం: వస్తున్నవేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా**

ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు చైర్మన్ ఆదేశించారు. ఏప్రిల్ 2 వ తేదీ నుండి 34 మండలాల్లో ఒకే సరి క్రాష్ ప్రోగ్రాం ప్రారంభించాలని ఆదేశించారు. ఇందుకు గాను అవసరమగు నిధులను 1.50 కోట్ల ను ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజక వర్గం లో సంబంధిత శాసన సభ్యులతో సంప్రదించి అవసరమగు మెటీరియల్ ను కొనుగోలు చేయాలన్నారు. నెల రోజుల పాటు బోరు బావుల మరమ్మతులు, చేతి పంపులు, తాగు నీటి సరఫరా పైప్ లైన్లు తదితర మరమ్మత్తులన్నిటి ని చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా తాగు నేటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని అదేసించారు.ఈ సమావేశం లో డ్వామా అదనపు సంచాలకులు కళ్యాణ చక్రవర్తి, పి.డి ఉమా పరమేశ్వరి, ఆర్.డబ్లు.ఎస్. ఎస్ ఈ కే.వి.శివానంద కుమార్ , పంచాయతి రాజ్ ఎస్.ఈ. గుప్తా, డి.ఎల్.డి.ఓ రాజ్ కుమార్, ఈ.ఈ , డి.ఈ లు, తదితరులు హాజరైనారు.

## కేథరిన్. స్కూల్ ప్రాంగణంలో

## క్రికెట్ నెట్ ప్రాక్టీస్ పిచ్‌లను ప్రారంభించిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ శైలేందర్ రెడ్డి

భీమునిపట్నం: భీమిలి మండలం. మూలకుద్దు గల్లీ రోడ్ లో ఉన్న కేథరిన్. స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులకు అరుదయిన ఆట సౌకర్యం కల్పించారు. పిల్లలు క్రికెట్ నేర్చుకొని మరియు రాణించే విదంగా ప్రోత్సాహానికి తోడ్పడేలా పాఠశాలలో క్రికెట్ కోచింగ్ మరియు ప్రాక్టీస్ సౌకర్యాలను కల్పించారు ప్రొఫెషనల్ క్వాలిటీతో రెండు నెట్ ప్రాక్టీస్ పిచ్‌లు, ఒకటి సిమెంటుతో మరియు మరొకటి మ్యాట్ పిచ్చలని శనివారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ శైలేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో పాల్గొనాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అనంతరం విశాఖ జిల్లా అండర్ -19 క్రికెట్ జట్టుకు ఆడేందుకు ఎంపికైన కేథరీన్ విద్యార్థి డేనియల్‌కు ఒక జత బౌలింగ్ బూట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కేథరిన్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ ఆలివర్ రాయి మరియు కేథరిన్ సిబ్బంది విద్యార్థుల పాల్గున్నారు.



# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శంకుస్థాపన





అనంతగిరి, విజయభాను న్యూస్, : రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతికుటుంబానికి అండగా ఉంటారని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు అనంతగిరి మండలంలోని బొర్రా పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శంకుస్థాపన చేశారు. ముందుగా బొర్రా పంచాయితీ బలియగూడా మీదుగా బొర్రా పులుగుడ గ్రామానికి నూతనంగా మంజూరైన రహదారి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. బొర్రా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బొర్రా సచివాలయంలో వద్ద గిరిజనులతో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు.. వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి పనులు పరుగు పెడుతున్నాయని, గత ప్రభుత్వం లోని అన్ని వర్గాల ప్రజలను పట్టించుకోలేదని,ఆయన అన్నారు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యం, రోడ్లు తదితర వాటిపై దృష్టి సారించారని తెలిపారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా ఉంటారని, 2024లోని వైసీపీ ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే జోస్యం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అమలవుతున్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని, అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీలు అరుణ, రత్నకుమారి, సర్పంచ్ లు అప్పారావు, నరసన్న, వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి ఆనంద్, నాయకులు దానియేలు, మార్కెట్ యార్డ్, డైరెక్టర్ కొర్ర సూర్యనారాయణ ఎంపీడీఓ నగేష్, తహశీల్దార్ఎమ్ వి ప్రసాద్, పీఆర్ ఏఈ మాణిక్యం, టీడబ్లు ఏఈ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# గౌతమి పాఠశాలలో రోలర్ స్కేటింగ్ ప్రారంభించిన ఏ ఎస్ పి జగదీష్



పాడేరు.(విజయభాను)విశాఖ ఏజెన్సీ లో మొట్టమొదటి సారిగా రోలర్ స్కేటింగ్ స్థానిక గౌతమి ప్రైవేట్ పాఠశాల మైదానంలో శనివారం ఏ ఎస్ పి జగదీష్ ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల మైదాన ప్రాంగణంలో క్రీడలను పెంపొందించేందుకు రోలర్ స్కేటింగ్ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేశారు. స్థానిక పోలీస్ అధికారులతో ఏ ఎస్ పి జగదీష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ జగదీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మెరుగైన విద్యాబోధన అందింస్తూ క్రీడలను పెంపొందించేందుకు ఆహ్లాదకరమైన క్రీడామైదానంలో రోలర్ స్కేటింగ్ ఏర్పాటు చేయడంపై పాఠశాల నిర్వాహకులను అభినందించారు.అనంతరం విద్యార్థులకు చిరు బహుమానాలు అందించారు. అంతకముందు పాఠశాల నిర్వాహకులు ఏఎస్పీ జగదీష్,సి ఐ సుధాకర్,ఎస్ ఐ లక్ష్మణ్ రావు లను బుద్ధ విగ్రహం తో సత్కరించి శాలువా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటు

- గత కమిటీ సమాజం నిధులను దుర్వినియోగం చేసింది
- 76 ఏళ్ల సమాజం ప్రతిష్ఠను రోడ్డుకు ఈడ్చారు
- మాధవ సమాజం గౌరవ అధ్యక్షుడు పూజారి మధుసూదనరావు...



మాధవధార (విజయభాను న్యూస్) : మాధవధారలోని మాధవ యువజన సమాజం గ్రామాభివృద్ధికి కృషి చేస్తుంటే, స్థానిక ప్రజా ప్రతినిధి, కొంతమంది అభివృద్ధి నిరోధక శక్తులు అడ్డుకుంటున్నారని గౌరవ అధ్యక్షుడు పూజారి మధుసూదనరావు ఆరోపించారు. ఈమేరకు శనివారం ఉదయం మాధవధారలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో యువజన సమాజం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో జీవీఎంసీ జోన్ - టౌన్ ప్లానింగ్ అధికారులు శిధిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించాలని సమాజం సభ్యులకు నోటీసులు జారీ చేయడంతో ఇటీవలే భవనాన్ని తొలగించడం జరిగిందని ఇదిలా ఉండగా నూతన కార్యాలయం నిర్మాణం చేపడుతుంటే సదరు ప్రజా ప్రతినిధి సచివాలయం, జివిఎంసి సిబ్బందిని ప్రలోభ పెడుతూ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.

గత కమిటీ సమాజం నిధులను దుర్వినియోగం చేసిందని, కార్యాలయం నిర్మాణానికి నిధుల గురించి ఆరా తీయగా ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. శిథిలావస్థలోని కార్యాలయ భవనం విరగొట్టినప్పుడు, నిర్మించేందుకు గోతులు తవ్వినప్పుడు, మంచినీటి బోరింగ్ వేసేటప్పుడు, నిర్మాణం ప్రారంభించినప్పుడు, ఇలా గత ఏడాదిగా చేపడుతున్న కార్యకలాపాలను గురించి ఇప్పటి వరకు కనీసం పట్టించుకొని వ్యక్తులు, సమాజం భవన నిర్మాణ పనులు జరుగుతుంటే ఆపేందుకు ముందుకు వచ్చారంటే వారి ఉద్దేశం అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. వీరంతా 76 ఏళ్ల సమాజం ప్రతిష్ఠను రోడ్డుకు ఈడ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న వీరి కార్యాకలాపాలను గ్రామ ప్రజలు పూర్తిగా ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాధవధారలో తమ సంఘం పూర్వం నిర్మించిన బావి (దెయ్యల నుయ్యి)ని గ్రామ, సమాజం అనుమతి లేకుండా, స్థానిక ప్రజాప్రతినిధి జీవీఎంసీకి అప్పగించి, కౌన్సిల్లో ఎలా అమోదింప చేస్తారని ప్రశ్నించారు.

### సొంత నిధులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నా....

మాధవ సమాజం అధ్యక్షులు సనపల బంగార్రాజు మాట్లాడుతూ తన సొంత నిధులతో గ్రామాభివృద్ధికి కార్యాలయం నిర్మాణం తల పెడుతుంటే, వార్డు ప్రజా ప్రతినిధి ప్రసాద్ అడ్డుకోవడం, గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. పాత కమిటీ ప్రస్తుత కమిటీకి సహాయ సహకారాలు అందించాలని, లేని పక్షంలో గ్రామ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సదరు ప్రజా ప్రతినిధి తీరును ఎండగట్టారు విధంగా రూపొందించిన కరపత్రాన్ని సభ్యులు ఆవిష్కరించారు. ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేస్తామని బంగార్రాజు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు పి గౌరీ శంకర్, సిహెచ్ కళ్యాణ్ కుమార్, కే వల్లభరావు, ఎం రాము పాల్గొన్నారు.



శుక్రవారం సాయంత్రం తమిళనాడు లోని వెల్లూరు లో శ్రీ లక్ష్మీ నారాయణి అమ్మ ను దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు.

## విశాఖ శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా రెండో రోజు వైదిక కార్యక్రమాలు



సాగర్ నగర్ (విజయభాను న్యూస్): విశాఖపట్నంలో టిటిడి నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం నుంచి పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు యగశాలవాస్తు, పంచగవ్యప్రాశనం, రక్షాబంధనం, అకల్మషహోమం, అక్షిమోచనం, బింబశుద్ధి, పంచగవ్యాధివాసం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి అగ్నిప్రతిష్ట, కలశస్థాపన, కుంభావాహనం, కుంభారాధన, హోమ కార్యమాలు చేపట్టారు. రాత్రి 9 గంటలకు ఈ కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ ఈవో శ్రీ రమణ ప్రసాద్, వైఖానస ఆగమ సలహాదారు శ్రీ విష్ణుబట్టాచార్యులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## జిల్లాలో పామాయిల్ సాగుకు ప్రోత్సాహం

### - జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున




విశాఖపట్నం, (విజయభాను న్యూస్): జిల్లాలో పామాయిల్ సాగు ప్రోత్సాహానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.ఏ.మల్లికార్జన అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయానికి సంబంధిన అన్ని సేవలపై అవగాహన కల్పించాలన్నారు. పంపుసెట్లు, యంత్ర పరికరాలకు సంబంధించి వారెంటీ విషయంలో రైతులకు సహాయం చేయాలని, ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు.

వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ చిక్కాల రామారావు మాట్లడుతూ జిల్లాలో వివిధ పంటలకు సంబంధించి మేలు రకం వంగడాలను రైతులకు అందించాలని అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి పారుదల శాఖలో వ్యవసాయ నీటి వనరుల అభివృద్ధి, మరమ్మత్తులను వేసవిలో చేపట్టాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఎమ్.వేణుగోపాలరావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో విక్రయించే సరుకులు, యంత్ర పరికరాలు మార్కెట్ రేటు కన్నా తక్కువగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించడం సహాయం చేసేందుకు బ్యాంకు సిబ్బందిని వారానికి ఒకరోజు పంపిచే ఏర్పాటు పక్కాగా జరగాలని లీడ్ బ్యాంకు మేనేజరును ఆదేశించారు.

అంతకు ముందు గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలు, సూచనలు, సలహాలపై తీసుకున్న చర్యలపై వివిధ శాఖల అధికార్లు తెలియజేశారు. వ్యవసాయశాఖ జెడి లీలావతి ఈనెల 21వ తేదీ నుండి 26 వరకు సలహామండలి సభ్యులను వ్యవసాయ విజ్ఞానయాత్రకు వెల్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో పంటలను ప్రోత్సహించేందుకు ఏప్రిల్, మే నెలల్లో 50 నుండి 90 శాతం రాయితీతో విత్తనాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలోసంఘం సభ్యులు జి.ఆనందరావు, ఎమ్.సత్యవంతి, చినతల్లి, బివి సబ్బరాజువర్మ, వి.రాంబాబు, వ్యవసాయశాఖ జెడి లీలావతి, పశు సంవర్ధకశాఖ జెడి రామకృష్ణ, మత్స్యశాఖ జెడి లక్ష్మణరావు, పౌర సరఫల సంస్థ డి.యం. రాజేశ్వరి, లీడ్ బ్యాంక్ మేనేజరు శ్రీనాథ్ ప్రసాద్, మార్కెటింగ్, ఉద్యానవన, నీటిపారుదల తదితర శాఖల అధికార్లు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మాతృత సంరక్షణ యోజన మొదటి కాన్పు డబ్బులు వస్తాయా?

అనంతగిరి,విజయభానున్యూస్ : గిరిజన మహిళా లు ఇంట్లో కాన్పు కాకుండా హాస్పిటల్ లో కాన్పు జరిగినందుకు ప్రభుత్వం నుండి మొదటి కాన్పు నిమిత్తం ప్రధాన మంత్రి మాతృత సంరక్షణ యోజన హాస్పిటల్ లో కాన్పు జరిగితే అరు వేలు రూపాయలు వస్తాయి వివరాలు లోకి వెలితే డిలివరీ అయిన తేది 20/12/2019న గుమ్మకోట పంచాయతీ భీమవరం హాస్పిటల్ లో ముర్ధన అరుంధత్తి డిలవరీ అయి సుమారు మూడు సంవత్సరాలు ఔతున్న సంబందించిన అధికారి మెడికల్ ఆపిసర్ ని ఎన్నో సార్లు అడిగిన పట్టించు కొలేదు,నాలాంటి అమాయక గిరిజన మహిళలు చాలామంది ఉన్నారు, ఏ.న్.మ్, హెచ్.వి, కి ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాఫీలు ఇవ్వమంటే మూడు సంవత్సరముల నుండి చూస్తూనే ఉన్నాం కానీ డబ్బులు మాత్రం అకౌంట్లో పడటం లేదు, నేను పై అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకొని వెళతాను అరుంధతి తెలిపారు,



## మహా స్వామి వారి ఆశీస్సులు అందుకున్న ఎంపీ చింతా అనురాధ



పెందుర్తి (విజయభాను న్యూస్) :

విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారిని అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ భక్తి పూర్వకంగా కలుసుకొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ముందుగా శారదాపీఠం ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు.

## మన ఆరోగ్యం మన భద్రత

### - 50 వ వార్డులో డస్ట్ బిన్స్ పంపిణీ చేసిన సచివాలయ సిబ్బంది



మాధవధార (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 50వ వార్డ్ మాధవధార రామాలయం వద్ద 1086292 సచివాలయం పరిధిలో తెలుపు రేషన్ కార్డ్ కలిగి ఉన్న లబ్ధిదారులకు వార్డ్ కార్పొరేటర్ వి. ప్రసాద్ సూచనల మేరకు డస్ట్ బిన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 20092 సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ సూర్యనారాయణమ్మ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన భద్రత అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తడి చెత్త, పొడి చెత్త మరియు హానికరమైన వ్యర్థాలను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేసే దిశగా, డస్ట్ బిన్స్ ను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ చిరంజీవి,వాలంటీర్స్ అంజలి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడానికి విద్యార్థులకు శిక్షణ


### - ఏ. కొత్తపల్లి హెచ్ ఎం వై.స్వర్ణలత



దేవరాపల్లి,(విజయభాను న్యూస్ ) : మండలంలోని ఏ. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి పరీక్షలలో శత శాతం, టెన్ బై టెన్ పాయింట్లు సాధించడానికి కృషి చేస్తున్నామని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వై. స్వర్ణలత అన్నారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని వారు వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. శనివారం ఏఎల్ పురం పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ప్రత్యేక తర్ఫీదునిచ్చారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో హిందీ టీచర్ సెలవులో ఉన్నందున వారికి మంచి మార్కులు సాధించడానికి వి. ఏఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీసీఈబీ మెటీరియల్ రైటర్, డిఆర్పి శ్రీలక్ష్మి ని పాఠశాలకు ఆహ్వానించి ఆమె చేత విద్యార్థులకు సులభంగా మార్కులు సాధించడానికి తర్ఫీదు ఇప్పించామని అన్నారు. ఆదివారం ( నేడు ) జరగబోయే ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష హాల్ టికెట్లను పంపిణీ చేసి విద్యార్థులను అభినందించారు. ఐ ఐ టి సీట్లు సాధించడమే మా లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. 12 నుండి 14 సంవత్సరముల విద్యార్థులకు కరోనా వ్యాక్సిన్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 12 నుండి 14 సంవత్సరాల విద్యార్థులకు కరోనా వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని హెచ్ఎం వై. స్వర్ణలత అన్నారు. నేటి సమాజానికి మంచి ఆరోగ్యకరమైన యువత అవసరమని తద్వారా నవ సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## చికెన్ లో స్కిన్ లెస్.. విత్ స్కిన్.. ఏది తింటే ఉపయోగం..?





ముక్క లేనిదే.. చాలా మంది ఎంగిలి పడరు.. ఒకప్పుడు సినిమాల్లో మాత్రమే ఇలాంటి డైలాగులు వినిపించేవి. ఇక కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంట్లోనూ ఇదే డైలాగ్ వినిపిస్తోంది. కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తర్వాత అందరి దృష్టి ఆరోగ్యంపై పడింది. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి మార్గాలను వెతకడం ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రొటీన్లు ఎక్కువగా తింటే ఆరోగ్యంగా ఉండొచ్చని సోషల్ మీడియాలో చూస్తున్నారు.

చివరకు మాంసాహారానికి అలవాటు పడి ముక్క లేనిదే ముద్ద దిగనట్లే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రస్తుతం మటన్ కిలో రూ.700 వరకు పలుకుతోంది. సామాన్యులు దీనిని తరచుగా తినరు. అందుకే ఎక్కువగా చికెన్ తినడానికి అలవాటు పడ్డారు. ఇక ఎవరైనా సరే చికెన్ షాప్ కి వెళ్తే విత్ స్కిన్ , స్కిన్ లెస్, బోన్ లెస్ చికెన్ కావాలి అంటూ రకరకాల ఆప్షన్లను ఎంచుకుంటూ ఉంటారు. ఒకప్పుడైతే ఇవన్ని ఉండేవి కాదు. కానీ ఇప్పట్లో మాత్రం ప్రతి ఒక్కరూ ఇక ఇలా ఆప్షన్లను ఎంచుకుంటూ ఉండటం గమనార్హం.ఇంతకీ ఏది తింటే మంచిది అన్నది మాత్రం చాలా మందికి తెలియదు. ప్రస్తుతం శాస్త్రవేత్తలు చెబుతున్న దాని ప్రకారం చికెన్ స్కిన్ తో తినడమే మంచిది అంటున్నారు. హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని చెబుతున్నారు. కోడి చర్మంలో ఉండే అన్సాచురేటెడ్ ఫ్యాట్స్ రక్తపోటును నియంత్రించడం తో పాటు శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా చూస్తాయ్ అని అంటున్నారు శాస్త్రవేత్తలు. అందుకే చికెన్ స్కిన్ తో తినడమే ఉత్తమం అంటూ సూచిస్తున్నారు.

## గోళ్లకు అందమైన రూపాన్ని అందించే నెయిల్ పాలిష్



మీ గోళ్లకు అందమైన రూపాన్ని అందించేందుకు నెయిల్ పాలిష్ ఉపయోగపడతాయి. వీటిని అమెజాన్ నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేయవచ్చు.

**గోళ్లకు అందమైన రూపాన్ని అందించే నెయిల్ పాలిష్**

గోళ్లకు నెయిల్ పాలిష్ రాయడం వలన మన లుక్ ఎంతో మెరుగుపడుతుంది. గోళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు కూడా నెయిల్ పాలిష్ ఉపయోగపడుతుంది.మనకు అనేక రంగుల్లో లభిస్తున్నాయి. మన దుస్తుల ప్రకారం వీటిని గోళ్లకు అప్లై చేయవచ్చు. ఈ నెయిల్ పాలిష్ నుఅమెజన్ నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేయవచ్చు. ఇవి మన అందాన్ని రెట్టింపు చేయడమే కాకుండా మన గోళ్లను ఆరోగ్యవంతంగా ఉంచుతాయి. గోళ్లకు ఎటువంటి హాని తలపెట్టవు. ఇవి మీ మేకప్‌కు మరింత అందాన్ని జోడిస్తాయి.

ఇది ఫైవ్ ఇన్ వన్ నెయిల్ పాలిష్ కిట్. ఇందులో ఐదు రంగులు లభిస్తున్నాయి. చిప్ రెసిస్టెంట్ ఫార్ములా తో ఇది తయారు చేయబడింది. ఇది మీ మేకప్‌కు మరింత అందాన్ని




అందిస్తాయి. ఇది పూర్తిగా పారాబెన్ ఫ్రీ. ఇది లాంగ్ లాస్టింగ్ ఫార్ములా తో అందుబాటులోకి వస్తున్నాయి. 15 మిల్లీలీటర్ల పరిమాణంలో ఇవి లభిస్తున్నాయి. ఈ బ్లాక్ కలర్ నెయిల్ పాలిష్ మీ గోళ్లకు అప్లై చేయడంతో మంచి లుక్ పొందవచ్చు. 33 ఇతర రంగుల్లో లభిస్తున్నాయి. ఇందులో 10 మిల్లీ లీటర్ల పరిమాణంలో నెయిల్ పాలిష్ లిక్విడ్ లభిస్తోంది. ఇది త్వరగా ఆరిపోతుంది. ఇందులో ఎటువంటి పారాబెన్లు లేవు. ఈ నెయిల్ పాలిష్ గోళ్లకు షైనింగ్ లుక్‌ను అందిస్తుంది. ఇవి 35 విభిన్న రంగుల కాంబోలో లభిస్తున్నాయి. ప్రతి ఒక్క కాంబోలో ఒక లైట్ కలర్ మరొక డార్క్ కలర్ నెయిల్ పాలిష్ మనకు లభిస్తున్నాయి. ఇవి మీకు మరింత అందాన్ని జోడిస్తుంది. వీటిని మీరు అమెజాన్ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.ఈ ప్యాక్‌లో మనకు మూడు రంగుల్లో లభిస్తున్నాయి. ఇవి మీ అందాన్ని రెట్టింపు చేస్తాయి. ఇవి మిమ్మల్ని మరింత మోడ్రన్ శైలిని అందిస్తుంది. ఇది పింక్ కలర్‌లో లభిస్తుంది. ఇవి మీకు మరింత అందాన్ని జోడిస్తుంది. వీటిని మీరు అమెజాన్ నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు.







# గుడ్డులోని పచ్చ సొన తింటే మంచిది కాదా..





మానవుని ఆహారంలో గుడ్డు చాలా ఏళ్ళ నుంచి అంతర్భాగంగా ఉంది. అంతే కాదు దీన్ని సంపూర్ణ పోషకాహారంగా పేర్కొన్నారు. కేవలం గుడ్డులోని తెల్ల సొన మాత్రమే తినాలని మొత్తం గుడ్డు తినడం వల్ల కొవ్వు పెరుగుతుందని అనే వారు అనేకమందే ఉన్నారు. అందుకు కారణం పచ్చసొనలో కొలెస్ట్రాల్ ఉండడమే. అయితే తెల్లగుడ్డు నిస్పందేహంగా మంచిదే. అయితే రోజుకు ఒక్క పచ్చసొన అయినా తినాలి అంటారు ఆరోగ్య నిపుణులు.

ఎగ్ వైట్‌లో ఆరోగ్యప్రయోజనాలు

ఎగ్ వైట్‌లో పుష్కలమైన అల్బుమిన్ ఉంది. ఇది ప్రోటీనులకు ఒక అద్భుతమైన మూలం. కండరాలను బలోపేతం చేసుకోవడానికి ఇది అద్భుతంగా సహాయపడుతుంది.

గుడ్డులోని పచ్చసొన కాకుండా ఎగ్ వైట్‌లో కొలెస్ట్రాల్ ఉండదు . కాబట్టి, మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అందుకే మీ రెగ్యులర్ డైట్‌లో ఈ ప్రోటీన్ రిచ్ ఫుడ్‌ను తప్పక చేర్చుకోవాలి.

ఎగ్ వైట్‌లో ఫ్యాటీ యాసిడ్స్ చాలా తక్కువగా ఉన్నాయి. మరియు చాలా తక్కవ క్యాలరీలను కలిగి ఉన్నది. అందుకే ఇది బెస్ట్‌లోకాలరీ బ్రేక్ ఫాస్ట్‌గా తీసుకోవచ్చు.

ఎగ్ వైట్ వల్ల మహిళలకు అవసరం అయ్యే కాల్షియం వీటి నుండి పుష్కలంగా అందుతుంది. ముఖ్యంగా మహిళల్లో ఎముకల ఆరోగ్యానికి మరియు ఓస్టియోపొరోసిస్‌ను దూరంగా ఉంచడానికి బాగా సహాయపడుతుంది.

పురుషుల్లో మేల్ హార్మోన్ టెస్టోస్టిరోన్ ఉత్పత్తికి ఇది అద్భుతంగా సహాయపడుతుంది. అందువల్లే పురుషులు ఎగ్ వైట్‌ను ఎక్కువగా తీసుకోవాలి.

విటమిన్ బి12 ఆరోగ్యకరమైన నాడీ సంరక్షణ కొరకు విటమిన్ బి12 అద్భుతంగా సహాయపడుతుంది. ముఖ్యంగా విటమిన్ బి12 పొందడానికి ఎగ్ వైట్ అద్భుతంగా సహాయపడుతుంది.ఎగ్ వైట్‌లో పుష్కలంగా ఐరన్ ఉంటుందని చాలా మందికి తెలియదు . ఇది రెడ్ బ్లడ్ సెల్స్‌ను ఉత్పత్తి చేయడంలో అద్భుతంగా సహాయపడుతుంది .

ఎగ్ వైట్‌లో ట్రేస్ మినరల్స్ మెగ్నీషియం మరియు ఫాస్పరస్‌లు కలిగి ఉన్నాయి. ఈ మినరల్స్ చర్మం అందానికి మరియు కంటి ఆరోగ్యానికి చాలా అవసరం అవుతాయి.

కన్యా రాశివారు ఇలా చేస్తే బాగా కలిసి వస్తుందట..

గుడ్డు పచ్చ సొన ఉపయోగాలు:

మానవుని ఆహారంలో చాలా ఏళ్ల నుంచి గుడ్డు అంతర్భాగంగా ఉంది. అంతే కాదు దీన్ని సంపూర్ణ పోషకాహారంగా పేర్కొన్నారు. వేలకొద్ది పోషక ప్రయోజనాలు లభిస్తాయి. కాబట్టి దీన్ని భూమిపైనే అత్యంత విలువైన ఆహారంగా చెబుతారు. అయితే గుడ్డులోని పచ్చసొన తింటే రక్తంలో కొవ్వు నిల్వలు పెరిగిపోతాయని కొంత మంది భావిస్తారు.

అయితే అది కేవలం అపోహ మాత్రమే. అందులో ఏ మాత్రం నిజం లేదు. గుడ్డులో అధిక మొత్తంలో కొవ్వు కలిగి ఉన్నప్పటికీ దీని ద్వారా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు మాత్రం పెరగవని ఓ పరిశోధనలో తేలింది. ఒకవేళ టైప్-2 మధుమేహం, ఊబకాయం లాంటి సమస్యలుంటే తప్ప దీని వల్ల ఎలాంటి ముప్పు లేదని పరిశోధకులు. గుడ్డులోని ఐరన్‌ని శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఐరన్ గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడుతుంది. మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా కాపాడుతుంది. జట్టు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. గుడ్డులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కళ్ళు ఆరోగ్యంగా ఉండటానికి సాయపడతుంది. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలు గట్టిపడటానికి ఉపయోగపడతాయి. అలానే నరాల బలహీనత ఉన్న వారు రోజూ గుడ్డును తీసుకోవాలి. ఇది నరాల బలహీనత తగ్గేలా చేస్తుంది. గుండె జబ్బుల నివారణకు తోడ్పడు తుంది.

కోడిగుడ్లతో లాభాలు : ఉడికించిన గుడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రోటీన్‌ను గ్రహిస్తాయి. గుడ్లలో జుట్టు, గోరు పెరుగుదలకు ముఖ్యమైన బయోటిన్ అనే నీటిలో కరిగే విటమిన్ కలిగి ఉంటాయి, పచ్చి గుడ్లలో అవిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది, ఇది బయోటిన్ గ్రహించకుండా నిరోధిస్తుంది. గుడ్లను ఉడికించడం ద్వారా ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేయడం వల్ల మన శరీరాలు గుడ్లలోని బయోటిన్‌ను గ్రహిస్తాయి. అందుకే రోజూ గుడ్డును తినాలంటే ఉడికించుకుని తింటేనే మంచిది.

గుడ్డుని 40 డిగ్రీల కంటే తక్కువగా నిల్వ చేసినప్పుడు షెల్ మీద బ్యాక్టీరియా పెరగడం కష్టం. మీ ఆహారంలో ఎక్కువ ప్రోటీన్ పొందడానికి మీ షేక్స్‌లో గ్రీకు పెరుగు, సోయా పాలు లేదా గిలక్కొట్టిన గుడ్లతో స్మూతీస్ ను ప్రయత్నించండి. ఇది మీ డైట్‌లో అధిక ప్రోటీన్‌ను అందిస్తుంది.

ఎలా తింటే మంచిది: ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు అందించే గుడ్డు విషయంలో అనేక మందికి అపోహలు, అనుమానాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా గుడ్డును ఏ విధంగా తింటే ఆరోగ్యానికి మంచిది. సర్వసాధారణంగా గుడ్డును ఉడకబెట్టి, లేదా ఆమ్లెట్‌లా వేసుకొని తింటా, మరికొందరు గుడ్డును పచ్చిగానే తాగేస్తుంటారు. ఇలా గుడ్డును ఒక్కొక్కరు ఒక్కో విధంగా తీసుకుంటారు. అయితే, గుడ్డు ఏ విధంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదో తెలుసుకుందాం. ఇలా గుడ్డు ద్వారా పోషకాహారం అందడంతో పాటు అందాన్ని కూడా పెంచుకోవొచ్చు. కాబట్టి ఈ రోజు నుంచి కనీసం ఒక్క గుడ్డు అయినా తినండి. యాంటీఆక్సిడెంట్స్ కోసం మాత్రం పచ్చిగుడ్లను మాత్రం లిమిట్ లో తీసుకోండి. ఉడికించిన గుడ్డును మాత్రం బాగానే తినచ్చు.

కుంకుమ పువ్వు తింటే బీపి కంట్రోల్‌లో ఉంటుందా..

పచ్చి గుడ్డును అనేక మంది తీసుకుంటారు. వీటిలో ముఖ్య కారణం బాడీ బిల్డింగ్, కండరాల కోసం వారు గుడ్డును పచ్చిగా తీసుకుంటారు. బాడీ బిల్డింగ్ కోసం పచ్చి గుడ్డును ఎక్కువగా షేక్స్, స్మూతీలలో వేసుకొని తాగుతూ ఉంటారు. ఎందుకంటే ఇది కండరాలను నిర్మించడానికి ఎక్కువ ప్రోటీన్ పొందడానికి మంచి మార్గంగా పరిగణించబడుతుంది. అయితే గుడ్లను అలాగే కొట్టుకుని పచ్చిగా తాగొచ్చు. కానీ, పచ్చి కోడిగుడ్లలో సాల్మొనెల్లా అని ఓ రకమైన బాక్టీరియా ఉంటుందట. ఇది ఏ గుడ్డులోనైనా చాలా అత్యల్ప పరిమాణంలో ఉంటుంది. గుడ్డును అలాగే పచ్చిగా తాగేస్తే%ూ% దాంతో అందులో ఉండే సాల్మొనెల్లా బాక్టీరియా మన శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది. అలాంటి వారు పచ్చి గుడ్లను తాగకూడదు. అందువల్ల ప్రతి ఒక్కరు రోజుకో గుడ్డు అయినా తినాలి.

ఉడికించి గుడ్డు తీసుకోవడం చాలా మంచిది. అన్ని వయసుల వారికి కావాల్సిన పోషకాలు ఇందులో ఎక్కువగా ఉంటాయి. రోజూ ఆహారంలో గుడ్డు కూడా ఉండేలా చూసుకుంటే ప్రోటీన్స్, విటమిన్స్, పోషకాలు ఎక్కువగా పొందొచ్చు. అందుకే గుడ్డుని ఉడికించి తినడం వల్ల అనారోగ్యాన్ని నివారించడానికి మంచి కారణం, కానీ అది మాత్రమే కాదు. పచ్చి గుడ్డు కంటే ఉడికించిన గుడ్డు ఎక్కువ పోషక ప్రయోజనాలను అందిస్తాయని చెబుతున్నారు. అందుకే పచ్చి గుడ్లు తినడంతో పోలిస్తే ఉడికించిన గుడ్లు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

గుడ్డును ఉడికించి తింటే చాలా ప్రయోజనాలుంటాయి. ఉడికించిన గుడ్లలో ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది. ఒకవేళ మీరు కండరాలను పెంచడానికి పచ్చి గుడ్లు తాగటానికి ఇబ్బంది పడతుంటుంటే ఇక నుంచి ఉడికించిన గుడ్లను తీసుకోవచ్చు.

ఎందుకంటే ఉడికించిన గుడ్లలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. నిజానికి, వండిన గుడ్లు ప్రోటీన్ పంచ్. ఉడికించిన గుడ్డు ప్రోటీన్‌ను విచ్చినం చేసి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, అని స్టాఫ్ చెప్పారు. "మా శరీరాలు పచ్చి గుడ్డులో 50 నుండి 60 శాతం ప్రోటీన్స్‌ని గ్రహిస్తాయి. అదే ఉడికించిన గుడ్డులో 90 శాతం ప్రోటీన్లను గ్రహిస్తుంది.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## ఉసిరికాయ ఆరోగ్యపరంగా చాలా ఉపయోగకరం



దీనిని ఆయుర్వేదంలో ఒక వరంగా భావిస్తారు. విటమిన్ సి, పాలీఫెనాల్స్, ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్, జింక్ వంటి నుట్రియెంట్స్ ఉసిరిలో ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. అలాగే స్కిన్, కళ్ళు, హెయిర్‌కి చాలా ఉపయోగకరమైన న్యూట్రియెంట్స్ అందిస్తుంది. కానీ ప్రతి దానికీ ప్రయోజనాలు ఉన్నట్టే కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. కొందరు డాక్టర్ సలహా లేకుండా ఉసిరి కాయను ముట్టకూడదు. ఉసిరికాయను అధికంగా తీసుకోవడం కూడా హానికరం.

ఉసిరికాయలు

ప్రధానాంశాలు: ఉసిరి అధికంగా తీసుకోవడం మంచిది కాదా..

నిపుణులు ఏమంటున్నారంటే..

ప్రయోజనాలు..జుట్టు పెరగడానికి..

జుట్టు రాలడం అనేది ఈ రోజు చాలా మంది ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య. సరైన ఆహారం, జీవనశైలి, పర్యావరణం & జుట్టు సంరక్షణ వంటి అనేక అంశాలు మీ హెయిర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. జుట్టు సమస్యలను పరిష్కరించడానికి & ఆరోగ్యకరమైన జుట్టు పొందడానికి మీరు వివిధ ఉత్పత్తుల కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం లేదు. జుట్టు రాలడం & ఇతర జుట్టు సమస్యలకు అనేక హెూం రెమెడీస్ ఉన్నాయి.

ఉసిరికాయ పౌడర్ అనేది హెయిర్‌కి ఉపయోగపడే ఒక జనరల్ నివారణ. జుట్టు & చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఉసిరికాయల అనేక ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది తల ఆరోగ్యాన్ని, జుట్టుని పోషిస్తుంది మరియు చుండ్రును తగ్గించడంలో సహాయపడుతుంది. ఉసిరికాయల పౌడర్ మీరు ఇంట్లోనే తలకు తేలికగా అప్లై చేసుకోవచ్చు.

ఎక్కువసార్లు ఆ పని చేస్తే మంచిది కాదా..

చర్మం యవ్వనంగా..

ఆయుర్వేద ఔషధం విషయానికొస్తే ఉసిరికాయల్లో న్యూట్రియెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది చర్మం నుండి చర్మంలో మృత కణాలను తొలగించి కొత్త కణాలను పెంచుతుంది. చర్మం కాంతివంతం చేయడానికి ఉసిరికాయ చాలా బాగా పనిచేస్తుంది. దీనిని ఫేస్ ప్యాక్‌గా కూడా తయారు చేయవచ్చు. ఉసిరికాయ & పసుపుతో ఫేస్ ప్యాక్ తయారుచేసుకోవచ్చు. ఇలా చేయడం ద్వారా చర్మం ఆరోగ్యం బాగుంటుంది. పెద్ద నెల్లికాయగా పిలిచుకునే ఈ ఉసిరికాయలో ఉండే విటమిన్ %జ%, నిర్జీవంగా ఉన్న చర్మంలో కొన్ని అద్భుతాలను చూపుతుంది. చర్మ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది

## ఎంతో టేస్టీగా ఉండే బటర్ కర్డ్ రైస్



సౌత్ ఇండియాలో బటర్ కర్డ్ రైస్ అనే వంటకం మధ్యాహ్నం భోజనంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. దీనిని అన్నం, పెరుగుతో తయారుచేస్తారు. రుచిగా ఉండటం కోసం ఈ వంటకంలో ఆవాలు, పచ్చిమిర్చి, కరివేపాకు, డ్రైఫ్రూట్లను వాడతారు. ఏదైనా స్పెషల్ వంటకం చేసుకోవాలని భావించిన వారు పెద్దగా కష్టపడకుండా ఈ బటర్ కర్డ్ రైస్ తయారుచేసుకోవచ్చు. అత్యంత సులభమైన, సౌకర్యవంతమైన డిష్ ఇది. ఈ రుచికరమైన బటర్ కర్డ్ రైస్‌ను ఎలా తయారుచేసుకోవాలో ఈ ఆర్టికల్ ద్వారా తెలుసుకుందాం.

కప్ యోగర్ట్

ప్రధాన వంటకానికి

1 కప్ పాలు; 100 గ్రాములు వెన్న; 1 టీ స్పూన్ ఆవాల విత్తనాలు;



2 టీ స్పూన్ జీడిపప్పు; 1 టీ స్పూన్ ఎండు ద్రాక్ష; 3 పచ్చి మిర్చి; 1 టీ స్పూన్ జీలకర్ర; 1/2 కప్ దానిమ్మ గింజలు ; 2 టేబుల్ స్పూన్ మినపప్పు; అవసరాన్ని బట్టి కరివేపాకు; అవసరాన్ని బట్టి ఉప్పు; అవసరాన్ని బట్టి కొత్తిమీర

టెంపరింగ్ కోసం : అవసరాన్ని బట్టి రీఫైండ్ ఆయిల్ లేదా సుద్దిచేసిన నూనె ఎంతో టేస్టీగా ఉండే బటర్ కర్డ్ రైస్ ఈ ఆన్‌లైన్ క్విజ్ ఆడుతూ మీ తెలివితేటల్ని పరీక్షించుకోండి. స్టవ్ మీద బాండీ పెట్టి అందులో నూనె వేసి వేడిచేయాలి. నూనె వేడెక్కిన అనంతరం జీడిపప్పు వేసి బంగారు గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి. ఇప్పుడు ఎండుద్రాక్ష (కిస్ మిస్) వేసి ఒక నిమిషం పాటు దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి.

బటర్ కర్డ్ రైస్ తయారీ విధానం

అనంతరం బాండీలో ఇంకొంచెం ఎక్కువ నూనె వేసి వేడి చేయాలి. నూనె వేడెక్కిన తర్వాత ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. ఇప్పుడు మినపప్పు, పెరుగు మిరపకాయలు వేసి 2-3 నిమిషాలు వేయించాలి. అనంతరం కరివేపాకు వేసి స్టవ్ మీద మంటను ఆపివేయాలి.

ఇప్పుడు ఒక గిన్నెలో బియ్యం వేసి అందులో తగినన్ని నీళ్లు పోసి రూమ్ టెంపరేచర్ వద్ద ఉడికించాలి. అన్నం ఉడికిన తర్వాత చల్లారనివ్వాలి. అనంతరం అన్నంలో పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.


ఇప్పుడు దానిమ్మ గింజలు, వెన్న వేసి బాగా కలపాలి. స్టెప్-1, స్టెప్-2లో సిద్ధం చేసిన అన్ని పదార్థాలను వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమానికి చిటికెడు ఉప్పు వేసి మళ్లీ కలపాలి.

చివరగా బటర్ కర్డ్ రైస్‌ను కొత్తిమీర తరుగుతో అలంకరించాలి. దీనిని ఒక బౌల్‌లో తీసుకుని మధ్యాహ్న భోజనంలో తింటే ఎంతో రుచికరంగా ఉంటుంది.





## భద్రాచలం శ్రీరామునికి ముత్యాల తలంబ్రాలకు
# సిఎంఆర్ సంస్థ 10 లక్షల విరాళం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అతి పెద్ద వస్త్ర వ్యాపార & స్వర్ణాభరణాల సంస్థ సి.ఎం.ఆర్. అధినేత శ్రీ మావూరి వెంకటరమణగారు కుటుంబ సమేతంగా ఈ రోజు అనగా 19-03-2022న భద్రాచలం శ్రీరాముని సందర్శించి భద్రాచల శ్రీ రాములవారి కళ్యాణోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించటం జరిగినది.

ఈ సందర్భంగా శ్రీరామనవమి పర్వదినాన రాములవారి కళ్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాల నిమిత్తం భద్రాద్రి ఇ.ఓ. ( శివాజీ నాయక్, ఎ.ఇ.ఓ. శ్రావణ్ కుమార్, అనిల్ - ఇ.ఓ. టు సిసి, సూపరింటెండెంట్ పెద్ద శ్రీను గార్ల సమక్షంలో 10 లక్షల రూపాయలు చెక్కును విరాళంగా అందచేయటం జరిగినది. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ బారికేడు ఇవ్వటం జరిగినది అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం మరిన్ని కార్యక్రమాలు చేపట్టుటకు ముందుకు వచ్చారు.



# దేవరంపాడు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**- పది రోజుల్లో తితిదే నుంచి ప్రత్యేక బృందం ఆలయ సందర్శన**

**- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం : టీ టీ డీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి**



గుంటూరు/సత్తెనపల్లి (విజయభాను న్యూస్): చారిత్రక నేపథ్యం, అనేక విశిష్టతలు ఉన్న నేతి వెంకన్న స్వామి ఆలయాన్ని సమగ్రంగా, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామం లో స్వయంభూగా వెలిసిన నేతి వెంకన్న స్వామి మూడవ శనివారం తిరుణాల వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యులు అంబటి రాంబాబు తో కలిసి రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీ కృష్ణ దేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరి శంకర్రావు లు తిరునాళ్ల వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అతిధులు పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శాసన సభ్యుడు అంబటి రాంబాబు ఆలయ యొక్క ప్రత్యేకతలను, విశిష్టతలను స్పష్టంగా వై వి సుబ్బారెడ్డి కి వివరించారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మరో పది రోజుల్లో తితిదే నుండి ప్రత్యేక కమిటీని ఇక్కడికి పంపిస్తానని, వారు సమగ్రంగా ఆలయాన్ని పరిశీలించి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. మొదటిదశలో ఆలయ అభివృద్ధి అనంతరం భక్తులకు అవసరమైన వనరులను, వసతులను ఏర్పాటు చేసి ఈ ఆలయాన్ని జిల్లాలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఆదర్శవంతంగా ఉండేలా అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరిస్తామన్నారు. అన్నప్రసాద విస్తరణను పరిశీలించారు.

ఇటీవల జరిగిన అభివృద్ధి పనులను అంబటి ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, సత్తనపల్లి ఏఎంసీ చైర్మన్ రూరల్ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం రావు, బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, అచ్యుత శివప్రసాద్,జగదీష్, ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.



## తిరుమల ఘాట్‌రోడ్డులో రన్నింగ్ కారు మంటలు

చిత్తూరు: తిరుమలకు వెళ్లే రెండో ఘాట్ రోడ్డులో రన్నింగ్ కారులో మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కారులో మంటలు ఎగసిపడ్డాయి. ఒక్కసారిగా చెలరేగిన మంటలతో కారు అక్కడికక్కడే దగ్ధం అయింది. శ్రీవారి దర్శనానికి వెళ్తుండగా చివరి మలుపులో ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ అప్రమత్తమవడంతో భక్తులు సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం నుంచి బయటపడ్డ వారిని కర్నూలుకు చెందిన మహేశ్వర్‌రెడ్డి, సుజాతగా గుర్తించారు.



# ప్రభుత్వ సహాయానికి అర్హత ఒక్కటే ప్రామాణికత

**- గ్రామ సచివాలయాలతో ప్రగతికి బాటలు - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



పోలాకి (విజయభాను న్యూస్) : ప్రభుత్వ సహాయానికి అర్హత ఒక్కటే ప్రామాణికతని, పార్టీ, వర్గం, కులం, మతం ఇవేవీ తమ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సంక్షేమ ఫలాలు అందుకుంటున్న కోట్లాది మందికి ఈ విషయం ఎప్పుడో అర్థమైందని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. అయినా పనిగట్టుకుని విమర్శిస్తున్న వారికి మరో పనిలేదని తాము భావిస్తున్నామన్నారు. రూ. 25 లక్షలతో నిర్మించిన ఈదులవలస టైప్-2 సచివాలయం భవన సముదాయాన్ని శనివారం ఉదయం ముఖ్య అతిథిగా ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఏడాది వ్యవధిలో 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించే సాహసం ఎవరైనా చేయగలిగేవారా? అంటూ ప్రశ్నించారు. పేదలకు మంచి జరిగే ఏ విషయంలోనైనా తమ ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మూడు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పరిపాలిస్తారన్నారు. అనంతరం ఆయన గ్రామస్తులు నుంచి సంక్షేమ పథకాల అమలులో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా సక్రమంగా అందుతు న్నాయని వారు చెప్పారు. గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి వివరంగా అధికారులతో కలిసి ప్రజలకు మంత్రి వివరించారు.

**చెల్లాయి వలసలో..**

రూ.40 లక్షలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ముందుకు ప్రభుత్వ పాలనను తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ప్రారంభించామని పేర్కొన్నారు. 'అవినీతికి తావు లేకుండా 543 సేవలను ఈ రోజుల్లో గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్నాం. అవినీతి రహిత పాలనను ఈ ప్రభుత్వం అందిస్తోంది. సచివాలయ పనితీరుని మన దేశ ప్రధాని నరేం?ద్రమోదీ అభినందించార'ని వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, కణితి కృష్ణారావు, చింతు జగ్గు నాయుడు, కోట అప్పారావు, కే.తాతారావు, ముద్దాడ ప్రభావతి భాస్కర్ నాయుడు, మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## గీతం పూర్వ విద్యార్థికి అమెరికన్ అవార్డు



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్ ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రస్తుతం అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విశాఖకు చెందిన గీతం పూర్వ విద్యార్థికి తుమ్మలపూడి మణిదీప్ అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఎఎస్‌సిఇ) నుంచి యంగ్ ప్రొఫెషనల్ అవార్డును అందుకున్నారు. ఇటీవల అమెరికాలోని ఆర్లింగ్‌టన్‌లో జరిగిన ఎఎస్‌సిఇ కన్సస్ట్రక్సన్ రీసెర్చి కాంగ్రెస్-2022లో డెన్వర్ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు ఛీఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్టర్ ఆఫీసర్ జేమ్స్ స్టార్లింగ్ చేతుల మీదుగా మణిదీప్ ఈ అవార్డును స్వీకరించారు. నిర్మాణ రంగంలో డేటా అనలిటిక్స్ పై పరిశోధనలు జరుపుతున్న మణిదీప్ ఇప్పటికే పలు పరిశోధనా పత్రాలను పలు అంతర్జాతీయ సదస్సులలో వెలువరించారు. కనస్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా నేషనల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌కు కూడా గతంలో ఎంపిక కావడం విశేషం అని తెలిపారు.

## కొసనా కళా రంగ జీవితం పై
# కవితల పోటీ 28న



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సంగీతం, సాహిత్యం, నృత్యం, గానం, నాటకం, చిత్రలేఖనం వంటి కళలకు ఆరున్నర దశాబ్దాలుగా సేవలందించిన కళా రంగ ప్రముఖుడు కొసనా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొసనా కళా రంగ జీవితం అనే అంశం పై కవితల పోటీలు ఈనెల 28న సాయంత్రం 6 గంటలకు ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన రచయితలు, సాహితీ వేత్తలు ఇరవై ఐదు లైనులు మించకుండా కొసనా జీవితం పై కవిత్వం రాసి ఏది నెల 25 వ తేదీ లోపు 8179605267 నంబర్ కు వాట్సాప్ లో పంపాలని, 28 న జరిగే సభలో అదే కవిత చదవ వలసి ఉంటుందని చెన్నా తిరుమలరావు కోరారు. స్త్రీలు, పురుషులు, వృద్దులు వంటి వయో భేదంలేదన్నారు. అదే రోజు విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలకు ఎటువంటి ప్రవేశ రుసుం స్వీకరించడం లేదని తిరుమలరావు వెల్లడించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com